ప్రజాశక్తి
గురువారం 17 ఆగస్టు 2023 5 అనంతపురం

చిరుత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - మడకశిర

మండల పరిధిలోని మెళవాయి కొండ ప్రాంతంలోని పొలంలో చిరుత అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతిచెందిన చిరుతను గమనించిన రైతులు అటవీశాఖాధికారులకు సమాచారం అందించారు. చిరుత మృతికి కారణాలు తెలపాల్సిన ఫారెస్ట్ అధికారులు సుమారు 12 గంటలు గడిచిన స్పందించలేదు. చిరుత మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషప్రయోగం జరిగిందా , వేటగాళ్ల బారిన పడిందా, లేక అనారోగ్యంతో మృతిచెందిందా అన్న సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులు ఇంతవరకు బహిర్గత పరచకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పొలాల్లో మృతిచెందిన చిరుత

ఉమ్మడి జిల్లాలో జోరుగా 'పందెం' సర్వేలు

రాజకీయపార్టీలే కాదు... పందేల కోసమూ సర్వేలు

హీటెక్కుతున్న జిల్లా రాజకీయం

'డబ్బులు ఊరికే రావు' అన్న నానుడి ఇటీవలి కాలంలో పెద్దఎత్తున ప్రచారంలోనున్న విషయం తెలిసిందే. ఆయాచితంగా పందేలు కాయడంతోనే డబ్బులు రావని భావించారో ఏమో కొంత మంది పందేలు కాయడానికి సైతం సర్వేలు నిర్వహిస్తుండటం విస్మయం కలిగిస్తోంది. దీని ఆధారంగా వచ్చే ఎన్నికల్లో పందేలు కాయడానికి సన్నద్ధమవుతున్నట్టు సమాచారం.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గత ఎన్నికల సమయంలోనూ ఇదే రకమైన ఎత్తుగడతో కొన్ని కోట్ల రూపాయలు దక్కించుకున్నారు. దీంతో వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పందేం కాసే అతి పెద్ద వాళ్లు కూడా ముందుగానే పెట్టుబడి కింద సర్వేలు సొంతంగా నిర్వహించుకునే పనిలోనున్నారు. దీనికయ్యే ఖర్చును కూడా సొంతంగా భరించి, ఏ నియోజకవర్గంలో ఏ రకంగా ఉందన్నది తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఏ తరగతి ప్రజలు ఏమనుకుంటున్నారన్నది సర్వేల ద్వారా విశ్లేషించుకునే పనిలోనున్నారు. అదే విధంగా కులాల వారీగానూ సర్వేలను సేకరిస్తున్నారు. అన్ని విధాలుగా సర్వేలు నిరంతరంగా నిర్వహించుకుంటూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా తాము పందేలకు సిద్ధమయ్యే విధంగా పావులు కదుపుతుండటం గమనార్హం. క్రికెట్ బెట్టింగులాగానే జట్టు గెలుపోటములు మొదలుకుని బంతికి ఎన్ని పరుగులు ఇలా అన్నింటిపైనా పందేలు కాయడం చూస్తుంటాం. ఇక్కడ కూడా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని సీట్లలో అధికారంలోకి వస్తుంది మొదలుకుని ఏ అభ్యర్థికి ఎంత మెజార్టీ వస్తుంది ఇలా అన్ని రకాల పందేలు కాసేందుకు ఈ సర్వేలు నిర్వహించుకుంటున్నారు. రాజకీయ పార్టీలతో సమానంగా బెట్టింగ్‌రాయుళ్లు సిద్ధమవుతున్నారు. ఇలా ఉంటే ఆయా రాజకీయపార్టీలు కూడా నిరంతరాయంగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. కొన్ని ఆన్‌లైన్‌లో అభిప్రాయ సేకరణ చేస్తుండగా, కొంత మంది క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సర్వేలు ముమ్మరం చేశాయి. ఇందు కోసం ప్రత్యేకంగా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఆయా సంస్థలు క్షేత్ర స్థాయికెళ్లి అన్ని రకాలా వివరాలను సేకరిస్తున్నాయి. అందులో అభ్యర్థులు, ఆయా రాజకీపార్టీల పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారన్న అన్ని రకాల వివరాలను సేకరించి విశ్లేషించుకుంటున్నాయి. తద్వారా ప్రతికూలంగా ఉన్నట్టు గుర్తించిన వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు ఏ రకమైన చర్యలు చేపట్టాలన్న దానిపై దృష్టి సారించాయి. తమకు అనుకూలంగా ఉంటే పరోక్షంగా ఇతరుల ద్వారా బయటకు లీకులిచ్చి సానుకూల వాతావరణాన్ని మరింత పెంచుకునే పనిని చేపడుతున్నాయి. ఇక ఒక సంస్థ అయితే ఖచ్చితత్వం వస్తుందో...రాదోనన్న భయంతో మూడు, నాలుగు సంస్థలతో వేర్వేరుగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. వైసిపి ఈ రకంగా నాలుగు సంస్థలు ప్రస్తుతం సర్వేలు నిర్వహిస్తున్నట్టు అధికారపార్టీలోనే చర్చ సాగుతోంది. ఇక ప్రతిపక్ష టిడిపి కూడా ఇదే బాటలో పయనిస్తోంది. అభ్యర్థుల ఎవరైతే బాగుంటుందన్న అభిప్రాయ సేకరణ కూడా ఆన్‌లైన్ ద్వారా చేపడుతోంది. ఈ రకంగా ఎన్నికలు సమీస్తున్న కొద్దీ సర్వం సర్వేల మయంగా మారుతోంది. దీని ఆధారంగానే టిక్కెట్లు కేటాయింపులు ఉంటాయన్న ప్రచారం సాగుతుండటంతో సర్వేల్లో తమ పేర్లు వచ్చే విధంగా ప్రయత్నాలను నాయకులు చేసుకుంటున్నారు. కొద్దిమంది నాయకులు తమపైనే సొంత సర్వేలను నిర్వహించుకునే పనిలోనున్నారు. ఇలా అందరూ సర్వేలపై సర్వేలు నిర్వహించుకుని ప్రజాభిప్రాయ సేకరణపైనే ఆధారపడటం చర్చనీయాంశంగానూ మారుతోంది. '

అధికారులను లోపల ఉంచి కార్యాలయానికి తాళం వేస్తున్న రైతులు

విద్యుత్ సమస్యలపై ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ కార్యాలయానికి తాళం

అధికారులను లోపల ఉంచి నిరసన తెలిపిన రైతులు

ప్రజాశక్తి-కనగానపల్లి

మండల పరిధిలోని దాదులూరు పంచాయతీ పరిధిలోని రైతులు బుధవారం మామిళ్లపల్లిలో ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. అధికారులను కార్యాలయంలోపలే ఉంచి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా దాదులూరు పంచాయతీ రైతులు మాట్లాడుతూ తమ వ్యవసాయ పంపు సెట్లకు సరఫరా అయ్యే విద్యుత్‌లో వోల్టేజ్ కారణంగా 15 రోజుల్లో 30 వ్యవసాయ పంపు సెట్లు కాలిపోయాని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు పలుమార్లు అధికారులు దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా తమ పంటలు ఎండి పోవడంతో పాటు మోటార్లు కాలిపోయి నష్టపోతున్నట్లు చెప్పారు. సమస్యలను పాలకులు, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. వరి పైరు నాటే సమయంలో రోజుకు ఒక గంట కూడా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం లేదని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తాము విద్యుత్ కార్యాలయానికి తాళం వేశామని రైతులు చెప్పారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి తమకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు ప్రభాకర్, కేశవ, నరసింహులు, చంద్ర, మల్లి, లక్ష్మీపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జేసీ, ఇతర శాఖల అధికారులు

భూసేకరణ వేగవంతం చేయాలి

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జాతీయ రహదారులు, ఎపిఐఐసి, హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారి 544డి (అనంతపురం – బుగ్గ– అమరావతి హైవే), ఎన్‌హెచ్ 67, జీడిపల్లి, ఉలికల్లు, లక్ష్మపల్లి ఆర్అండ్ ప్యాకేజి, హెచ్ఎన్ఎస్ఎస్, ఎపిఐఐసి పరిధిలో పలు ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలన్నారు. ఎలాంటి ఆలస్యం కాకుండా పెండింగ్ ఉన్న వివిధ ప్రాజెక్టులకు సకాలంలో భూసేకరణ చేపట్టాలని ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో భూసేకరణ జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మధుసూదన్, నిశాంత్ రెడ్డి, రవీంద్ర, ఎపిఐఐసి జడ్ఎం వరప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ఇ ఓబుల్ రెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, అహుడా సెక్రెటరీ చిన్నయ్య, ఎన్‌హెచ్ అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా పనిచేద్దాం

కలెక్టర్ ఎం. గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

బాల్య వివాహాలను నివారించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బాల్య వివాహాల నివారణ, కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలవివాహాలు, ఫోక్సో కేసులు పెరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు బడి మానివేసిన పిల్లల జాబితాను సిద్ధం చేసి సెలవులలో తల్లిదండ్రులతోనూ, పిల్లలతోనూ మాట్లాడి పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బాల్య వివాహాలను, బాలలపై జరిగే లైంగిక దాడులను అరికట్టాలని, మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా చూడాలని, వాటిని తీసుకుంటే కలిగే అనర్థాల గురించి, బాలల హక్కుల గురించి జిల్లాలోని ప్రతి పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం యాక్షన్ ప్రణాళిక రూపొందించాలన్నారు. బాల్యవివాహాలను నివారించడానికి ఆయా శాఖల మధ్య సమన్వయం కోసం ప్రతి నెల అందరూ కలిసి ఖచ్చితంగా ఒక సమావేశం నిర్వహించి బాల్య వివాహాలను ఆపడంలో ఎదురవుతున్న సవాళ్లను చర్చించాలన్నారు. అందరి కృషితో బాలవివాహాలను ఆపి వారిని తిరిగి పాఠశాలల్లో, కళాశాలల్లో చేర్పించి, సక్సెస్ స్టోరీస్‌లను కూడా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రతి నెల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జ్యువెనైల్ జస్టిస్ బోర్డ్ వారితో కూడా సమన్వయ కమిటీ మీటింగ్ జరగాలన్నారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో కూడా బాల్య వివాహాల పైన, బాలల హక్కుల పైన అవగాహన కల్పించాలని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు ప్రతి నెల ఇచ్చే డేటా పైన సమీక్ష జరగాలన్నారు. సినిమా థియేటర్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలకు అర్థం అయ్యేలా బాల్య వివాహాలకు సంబంధించిన అవగాహన కల్పించే వాయిస్ మెసేజ్‌లు తయారుచేసి ప్రచారం నిర్వహించాలన్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్న కనేకల్లు, ఇతర గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు నిర్వహించే సమావేశంలో కూడా బాల్య వివాహాల నివారణ పై అవగాహన కల్పించాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టారు అనేదానిపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఫోక్సో కేసులను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు వాడుతున్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఫోక్సో కేసులకు సంబంధించి జువైనల్ హోమ్స్ లో ఉండే వాతావరణం పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపిస్తోందనేది స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పరిశీలన చేయాలన్నారు. ఈ సందర్భంగా 'బాల్య వివాహాలు ఆపుదాం! బాల్యాన్ని రక్షిద్దాం' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎఎస్పి విజయభాస్కర్ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డీఈవో సాయిరాం, డిఎంహెచ్ఒ డాక్టర్.యుగంధర్, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూకొఠారి, ఎస్టీ వెల్ఫేర్ డీడీ అన్నాదొర, డిపిఒ ఫరూక్ బాషా, జెజెబి శ్రీనివాసులు, డిసిపిఓ సుబ్రమణ్యం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ కృష్ణమాచారి, ఐసిడిఎస్, డిసిపియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని ప్రజలకు వివరించాలి

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మనం చేసిన అభివృద్ధితోపాటు మంచిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న రజాక్ ఫంక్షన్ హాలులో సచివాలయ జెసిఎస్ ఇన్‌ఛార్జిలు, సచివాలయ కన్వీనర్లు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని చెరువులనూ నీటితో నింపామన్నారు. అలాగే కందుకూరు గోడౌన్‌ను తెరిపించామని, రామినేపల్లి వద్ద మరో గోడౌన్‌ను నిర్మించామన్నారు. 10 వేల మంది మహిళా పాడి రైతుల కోసం సొంతంగా రూ.20 కోట్లు ఖర్చు చేసి డెయిరీని ఏర్పాటు చేశామన్నారు. పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తున్నామన్నారు. కేవలం మనం మాత్రమే ఇన్ని పనులు చేశాం. మరోవైపు ప్రభుత్వం ద్వారా అనేక అభివృద్ధి చేయడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. వాటిని ప్రజలకు వివరించాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందన్నారు. కావున ఈనెల 21 నుంచి 31వతేదీ వరకు ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులతో కలిసి ప్రతి గడపకూ వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా చేసిన అభివృద్ధిని వివరించడంతోపాటు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సీనియర్ నాయకులు తోపుదుర్తి చందు, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచి రామాంజనేయులుకు సన్మానం

నార్పల : మండలంలోని సిద్ధరాచెర్ల గ్రామ సర్పంచి సాకే రామాం జనేయులును ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రధానాచా ర్యులు డాక్టర్ సహదేవరెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం బుక్కరాయస ముద్రం మండలం రేకులకుంట ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భం గా సర్పంచి రామాంజనేయులుకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సన్మానిం చారు. అలాగే రైతులకు విత్తనాలు, వ్యవసాయ పంచాంగం, డైరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నటరాజ్ ఆత్మా పీడీ మద్దిలేటి, సుప్రియ, అజయ్, నార్పల మండల వ్యవసాయ అధికారి చిన్న వీరాస్వామి పాల్గొన్నారు.

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోనినారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ నుంచి ఓ విద్యార్థి కనపించకుండా పోవడంతో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చంద్ర కళాశాల యాజమాన్యం పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలే బయటికి పారిపోయాడన్నారు. అయితే విద్యార్థి కనిపించకుండా పోయినా వెతకకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. విద్యార్థి తప్పిపోవడానికి కారకులైన నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళ్లాయిస్వామి, నాయకులు సిద్ధు, శివ, వినోద్, చంద్ర, వంశీ, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటరు నమోదుకు సిపిఎంను పిలవరా..?

తహశీల్దార్ కార్యాలయంలో నిరసన

కింద కూర్చొని నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఇంటింటా ఓటరు నమోదు కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలను పిలవాలి. ప్రధాన పార్టీలు వైఎస్ఆర్‌సిపి, టిడిపి ఒక్కటే ఉంటే చాలా, మిగతా పార్టీలకు ఎందుకు పిలవరంటూ సిపిఎం రాప్తాడు నియోజకవర్గం నాయకులు నిరసన తెలిపారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో సిపిఎం మండల నాయకులు రామాంజినేయులు, ఆత్మకూరు శివ శంకర్, పోతులయ్య, కనగానిపల్లి కదిరప్పలు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమానికి సిపిఎంగా తమను బిఎల్‌ఓలు పిలవడం లేదన్నారు. ఎన్నికల నియామావళి ప్రకారం సిపిఎంగా అధికారులకు దరఖాస్తు పత్రాలు అందజేశామన్నారు. బిఎల్‌ఓలు మాత్రం మాకు మీ పేర్లు రాలేదంటూ చెబుతున్నారని తెలిపారు. ఇప్పుడు నిరసన తెలియజేస్తున్నా కూడా ఓటరు నమోదుకు కార్యక్రమంలో తమను పిలవకపోవడం సరికాదన్నారు. అధికారులు మాత్రం గడువులోగా మీ పార్టీ ఏజెంట్‌ల వివరాలు అందించలేదంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరీ కొడిమి పంచాయతీలో 3వ తేదిన ఏజెంట్ వివరాలు అందించామని అయినా అక్కడ కూడా పిలవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పదించి జరుగుతున్న జాప్యాన్ని సరిచేయాలన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే 'అనంత'కు సిఐటియు నాయకుల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. తెలంగాణా కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. బకాయి బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించాలన్నారు. యాప్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాజకీయ వేదింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వై.వెంకటనారాయణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జమున, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఈక్రాప్ బుకింగ్

పుట్లూరు : వ్యవసాయ అధికారులు పక్కాగా ఈక్రాప్ బుకింగ్ చేయాలని సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఈ క్రాప్ బుకింగ్ చేయడంలో వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఫలితంగా రైతులు నష్టపోతున్నారన్నారు. ఈసారి అలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే సి.వెంగన్నపల్లి సర్పంచి రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ నారాయణపల్లి ఎస్సీ కాలనీలో రెండు సంవత్సరాల నుంచి కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి పగటి పూట మాత్రమే కరెంటు ఇవ్వాలని తక్కల్లపల్లి సర్పంచి మహేశ్వర్‌రెడ్డి కోరారు. డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బి.సునీత, ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఎంఇఒ శ్రీదేవి, డిటి మల్లేష్‌ప్రసాద్, ఎంపిటిసిలు నాగార్జునరెడ్డి, ఆదినారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌కు సన్మానం

శింగనమల మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన బి.సునీతను బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సునీత మొట్టమొదటిసారిగా సర్వసభ సమావేశానికి హాజరైనందున ఎంపిడిఒ యోగానందరెడ్డి అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించి పూలమాలతో అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

శ్రమిస్తే విజయం మీ సొంతం

- ఎమ్మెల్యే అనంత-

అనంతపురం : సాధించాలనే కసికి కృషి తోడైతే విజయం మన సొంతం అవుతుందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఎస్ కాంపిటీటివ్ పబ్లికేషన్ రచయిత ఆర్.నాగమునీంద్రారెడ్డి రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా చిన్న వయస్సులోనే చక్కటి ప్రతిభను కనుబరుస్తున్న నాగమునీంద్రారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని పుస్తకాలు రాసి మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పుస్తక రచయిత నాగమునీంద్రారెడ్డి మాట్లాడుతూ టెట్, డిఎస్సీతోపాటు ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు చింతాసోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మన్న, నాయకులు శివారెడ్డి, అనంత రమేష్, గోవింద్, అమర్ నాథ్, హరి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-గుత్తి

కెనరా విద్యా జ్యోతి పథకం కింద ఆరుగురు విద్యార్థులకు బుధవారం ఆర్థికసాయం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 5వ నుంచి 10వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల సంబంధించి విద్యలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ శిరీషా క్షేత్రాధికారి పులేంద్ర రూ. 22,500 ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

In the court of the prl.Senior Civil Judge : Ananthapuramu
O.S.No:75/2016

Between:
Challa Papanaidu ...plaintiff
And
D.Sathyanarayana Swamy (Died) by his L.Rs
Anitha and others ...Defendants

Notice to Defendant No:D2,D3,D4&D5

D2:Anitha D/o Late D.Sathyanarayana Swamy
D3:Sreedevi W/o Rajasekhar
D4:Ramesh S/o Late D.Sathyanarayana Swamy
D5:Sreelakshmi D/o Late D.Sathyanarayana Swamy, All are R/at D.No:5-73-1, P.V.Chowdary Colony, Ballary Road, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 30-08-2023వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలునలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం. సెల్:9440753607

In the court of the prl.Senior Civil Judge : Ananthapuramu
I.A.No:58/2016 in O.S.No:75/2016

Between:
Challa Papanaidu ...petitioner/plaintiff
And
D.Sathyanarayana Swamy (Died) by his L.Rs
Anitha and others ...Respondents/Defendants

Notice to Respondent No:R2,R3,R4&R5

R2:Anitha D/o Late D.Sathyanarayana Swamy
R3:Sreedevi W/o Rajasekhar
R4:Ramesh S/o Late D.Sathyanarayana Swamy
R5:Sreelakshmi D/o Late D.Sathyanarayana Swamy, All are R/at D.No:5-73-1, P.V.Chowdary Colony, Ballary Road, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 30-08-2023వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలునలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఎన్.పి.శ్రీనివాసులు,
అడ్వకేట్, అనంతపురం. సెల్:9440753607

In the court of the prl.Senior Civil Judge : Ananthapuramu
O.S.No:72/2022

Between:
N.Premnath ...plaintiff
And
Jagannatha Guptha and others ...Defendants

Notice to Defendant No:2

D2:S.Rama Kishore S/o S.Venkatanarasaiah, R/at D.No:28-6-162, A.P.H.B.Colony, Ananthapuramu.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 24-08-2023వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలునలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఎ.సురేష్ కుమార్,
అడ్వకేట్, అనంతపురం. సెల్:9440204098

In the court of the IIIrd Addl. Junior Civil Judge (Prohibition & Excise court) Ananthapuramu
O.S.No.1776/2022

Between:
V.Rathnam ...Plaintiff
V/S
T.S.Nazeer Basha ...Defendant

Notice to Defendant

To
T.S.Nazeer Basha S/o Late Khaza Mia,aged 55 Years, Working as A.R.S.I of Police R/o D.No: 12-4-965-5, Aadharsha Nagar, Ananthapuramu.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 31/08/2023వ తేదికి వాయిదా వేసినారు. కావున ఆ దినము ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:31/08/2023

P.Ravindranatha Reddy
Advocate For Plaintiff, Ananthapuramu
Cell No:9441074100.

In the court of the Hon'ble VIIth Addl District Judge, Ananthapuramu
M.V.O.P.No: 53/2023

Between:
Usthali Shanthi @Vusthali Shanthi and others ...Petitioners
V/S
G. Chalapathi and others ...Respondants

Notice to Respondant No:3

Talari Mamatha, W/o Shiva, aged 23 years, P.Narayanapuram (V), Kuderu (M), Ananthapuramu (Dist).

పై దావాలో 3వ ప్రతివాది హాజరు నిమిత్తం 24/08/2023వ తేదికి వాయిదా వేసినారు.కావున పై తెలిపిన కోర్టులో 24/08/2023వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ లేదా మీ తరుపు లాయరు గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.

వాయిదా తేది:24/08/2023

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.Nagarjuna Reddy,
Advocate, Ananthapuramu
Cell :9440874191.

పకడ్బందీగా పంచాయతీ ఉప ఎన్నికల ఏర్పాట్లు

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ - పటిష్ట బందోబస్తు : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలు పటిష్టంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలపై సంబంధిత శాఖల అధికారులతో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న సర్పంచులు, వార్డు మెంబర్ల ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే అన్నారు. దీంతో జిల్లాలో 2 సర్పంచు, 33 వార్డు సభ్యులకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. వీటిలో పెద్దపప్పూరు మండలంలోని దేవునుప్పలపాడు గ్రామ పంచాయతీ సర్పంచి స్థానం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మిగిలిన యల్లనూరు మండలంలోని జంగాలపల్లి సర్పంచి స్థానం కోసం ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే 33 వార్డు సభ్యులకు 21 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికగాక, మరొక చోట (యాడికి మండలం, వెంగన్నపల్లి గ్రామపంచాయతీలో ఐదవ వార్డు) ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదన్నారు. మిగిలిన 11 వార్డు సభ్యుల ఎన్నిక కోసం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 19న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పోలింగ్, అనంతరం అదేరోజు మధ్యాహ్నం 2 గంటల

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

నుంచి కౌంటింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 14 మంది ప్రిసైడింగ్ అధికారులు, 29 మంది అదనపు పోలింగ్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 17న ఆయా మండలాల్లో ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల కోసం అవసరమైన మెన్, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలన్నారు. గుర్తించిన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సీరియస్‌గా ఎన్నికలను నిర్వహించాలని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, వీడియోగ్రఫీ కచ్చితంగా చేపట్టాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కోసం అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు వివరించారు. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, డిపిఒ ప్రభాకర్ రావు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ జాకీర్‌హుస్సేన్, యాడికి తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, గుత్తి తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపిడిఒ శివాజీరెడ్డి, డివిజినల్ పంచాయతీ అధికారి సుమన జయంతి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువతి ఆత్మహత్య

మృతిచెందిన అశ్విని

యల్లనూరు : మండల పరిధిలోని పెద్ద మల్లేపల్లి గ్రామంలో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుఇంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దమల్లేపల్లికి చెందిన పి.రామాంజనేయులు, సావిత్రి మూడవ కుమార్తె పి.అశ్విని(19)కి, వేములపల్లి గ్రామానికి చెందిన తన మేనమామ (సావిత్రి అన్న కొడుకు)తో వివాహం చేయాలని ఇరు కుటుంబాల సభ్యులు మాట అనుకున్నారు. దీంతో అశ్విని తన మేనమామతో ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేది. అయితే వివాహం నిశ్చయం కాకమునుపే అతనితో మాట్లాడకూడదనితల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన అశ్విని ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఇంటి పైకప్పునకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎరువుల బస్తాలు సీజ్

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో సంకల్ప రిటైల్ స్టోర్‌లో వ్యవసాయ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఎరువుల దుకాణాల తనిఖీల్లో భాగంగా సంకల్ప దుకాణంలో తనిఖీ చేయగా రికార్డులు సరిగా లేకపోవడంతో 19-19-19 ఎరువుల బస్తాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వీటి విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో 'నాభూమి..నాదేశం'

అనంతపురం : నగరంలోని జెఎన్‌టియు ఎంబిఎ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నా భూమి, నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి టి.నారాయణరెడ్డి, ఎంఎస్‌ఎస్ ఇన్‌ఛార్జి డి.వరలక్ష్మి, తదితరులు దేశం యొక్క ప్రాధాన్యత, అభివృద్ధి, మొక్కలు పెంచి సంరక్షించడం ద్వారా కలిగే లాభాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్‌ను కలిసిన వైసిపి నాయకులు

శింగనమల : నూతనంగా నియమితులైన రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీలను బుధవారం మండలంలోని బండమీదపల్లిలో ఉన్న స్వగృహంలో వైసిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం జడ్పిటిసి నీలం భాస్కర్, చెదుళ్ల సర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి చేపల రమణ, స్టోర్ డీలర్ల సంఘం గౌరవాధ్యక్షులు బండి పురుషోత్తం, చికెన్ నారాయణస్వామి, స్టోర్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు సాకే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీమా గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డులు అందజేత

ఉరవకొండ : బీమా గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డులను సంస్థ ప్రతినిధి సిద్ధేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందజేశారు. 2023 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి విభాగాల్లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.5వేల ఆర్థికసాయంతోపాటు గోల్డ్ మెడల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు మమత, మురళీమోహన్, చంద్రమౌళి, లక్ష్మీకాంత్‌రెడ్డి, జూనియర్ లెక్చరర్లు సంగం ఫయాజ్, సీనియర్ అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, ఖాదర్‌ఖాన్, పద్మావతి, అనితమ్మ, కళాశాల పూర్వ విద్యార్థులు వెంకటస్వామి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు

బెలుగుప్ప : మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కెబి.గౌతమ్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ గౌతమి, ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి నుంచి అవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది గౌతమ్‌కు అభినందనలు తెలిపారు.

అవార్డు తీసుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ కెబి.గౌతమ్

పంటల నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. బుధవారం మండల పరిధిలోని బి.ఎన్.హళ్లి పంచాయతీ పరిధిలో చేపట్టిన ఈపంట నమోదును ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా యాప్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అనిరైతు భరోసా కేంద్రం సిబ్బందితో ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈపంట నమోదు పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలన్నారు. ఈ పంట నమోదు చేసే సర్వే నెంబర్ల వివరాలు ముందుగానే రైతులు, విఆర్‌ఓకు తెలపాలని రైతు భరోసా సిబ్బందికి సూచించారు. రైతు తమ పొలంలో ఉండే విధంగా చూసుకుని ఏ పంట సాగు చేసి ఉంటే ఆ పంటను, ఖచ్చితమైన విస్తీర్ణంలో యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, రైతు భరోసా కేంద్రం సిబ్బంది నరేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

రైతులకు అండగా ఉంటాం

ఎంపీ తలారి రంగయ్య, విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

వైసిపి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపి తలారి రంగయ్య, విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం కింద ప్రకృతి వ్యవసాయం చేసే షెడ్యూల్ కులాల రైతులకు చిరు సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతోనే 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న నవధాన్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విత్తనం తీసుకున్న ప్రతి ఒక్క రైతూ తప్పనిసరిగా పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డిఇ సారయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఎంపిపి విద్యావతి, జడ్పిటిసి మల్లికార్జున, ఎంపిడిఒ కొండయ్య, ఎడిఎ లక్ష్మానాయక్, వ్యవసాయ అధికారి మహేంద్ర, వైసిపి నాయకులు ఉపేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

ఉరవకొండ : పట్టణంలో చేనేతల ఉపయోగం కోసం సొసైటీకి కేటాయించిన స్థలాన్ని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ సభ్యులు ఎం.రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని చేనేత జౌళి శాఖ ఎడి జిలాన్‌బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో ఆంధ్ర హ్యాండ్లూమ్స్ సొసైటీ కోసం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ అధికారులు సర్వేనెంబర్ 530/పిలో 0.13 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే సంబంధిత స్థలాన్ని కొందరు చేనేతలకు ఉపయోగంగా కాకుండా సొంత స్థలం మాదిరి సెంట్లుగా విభజించి విక్రయించుకున్నారన్నారు. వెంటనే విచారణ చేసి చేనేత సొసైటీకి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయడంతోపాటు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హుండీల ఆదాయం లెక్కింపు

నార్పల : మండల పరిధిలోని గూగూడులో వెలసిన కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఏర్పాటు చేసిన హుండీల ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. కుళ్లాయిస్వామి ఆలయ ఆవరణలో ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు హుండీల ద్వారా సమర్పించిన ఆదాయాన్ని లెక్కించారు. ఇందులో భాగంగా కుళ్లాయిస్వామి హుండీలో రూ.32,52,135, 0-71-650 మిల్లీగ్రాముల బంగారు, 101.350 కిలోల వెండి, ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీ ద్వారా రూ.5,37,570 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి శోభ తెలిపారు.

కొబ్బరి మొక్కల పంపిణీ

టెంకాయ మొక్కలను పంపిణీ చేస్తున్న ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి

తాడిపత్రి : వైసిపి నాయకులు ఉమ్మడి గురుప్రసాద్ సేవా ట్రస్టు ఛైర్మన్ గురుప్రసాద్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల జీవనాలయంలో 50 కొబ్బరి చెట్లను ఉచితంగా అందజేశారు. అనంతరం స్థానిక కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మిత్రుల సమక్షంలో కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జీవనాలయం మేనేజర్ మెలిండా మాట్లాడుతూ జీవనాలయంలో ఉన్న వ్యవసాయ భూమిలో పండ్ల మొక్కల అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని తెలుసుకుని గురుప్రసాద్‌రెడ్డి కొబ్బరి మొక్కలు అందివ్వడం సంతోషంగా ఉదన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జనసేన నాయకులు బుధవారం నగరంలోని కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో తలపెట్టిన జయభేరి కార్యక్రమంలో అనేక సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారన్నారు. ముఖ్యంగా 41వ డివిజన్‌లోని జనశక్తి నగర్, ఎల్‌బి.నగర్, ఎంజి.కాలనీలో అపరిశుభ్రత, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వీధులు చెత్తకుప్పలను తలపిస్తున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయా కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ వెంటనే సమస్యలను పరస్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శి సిద్ధూ విజయలక్ష్మి, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, కార్యదర్శులు విశ్వనాథ్, సంపత్, వెంకటేష్, సహాయక కార్యదర్శులు ఆకుల అశోక్, జనసైనికులు విజయ్, వీర మహిళలు సరితా, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జనసేన నాయకులు

ఒపిఎస్ అమలు చేయాల్సిందే..

ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్

ప్రజాశక్తి-ఉరవకొండ

సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేసే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పోరాటాలు చేస్తూనే ఉంటామని ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా అసోసియేట్ ప్రధాన కార్యదర్శి హనుమప్ప హెచ్చరించారు. బుధవారం ఉరవకొండ మండల కేంద్రంలోని ఎపిటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో వజ్రకరూరు మండల కార్యవర్గ సిబ్బంది ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. 11వ పిఆర్‌సికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం వజ్రకరూరు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా యు.సోమశేఖర్, అధ్యక్షులుగా షేక్షావలి, ఉపాధ్యక్షులుగా ప్రభావతమ్మ, ప్రధాన కార్యదర్శిగా టి.చంద్రశేఖర్, సహకార దర్శులుగా గోవిందనాయక్, దుర్గాప్రసాద్, రవి, ఆడిట్ కార్యదర్శిగా మీసాల రామాంజనేయులు, కౌన్సిలర్లుగా ఇమామ్ సాహెబ్, రామాంజనేయులు, రఘురాములు, ధనుంజయ, జాకీర్‌హుస్సేన్, లలితమ్మ, మున్నీసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

పలువురి బైండోవర్

బొమ్మనహాల్ : మండలంలోని ఉప్పరాల గ్రామానికి చెందిన 13 మందిని తహశీల్దార్ శ్రీనివాసులు వద్ద బుధవారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఉప్పరాలలో గత శుక్రవారం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రల సమస్యల తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పలువురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ముమ్మరంగా ఉపఎన్నిక ప్రచారం

యాడికి : మేజర్ పంచాయతీ పరిధిలోని 19వ వార్డులో ఉప ఎన్నిక నేపథ్యంలో బుధవారం పిన్నేపల్లి గ్రామంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పూలమాలు వేసి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి తాము బలపరిచిన మేకల శ్రీరాములు గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, మండల వైసీపీ నాయకులు, తదితరలు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో డిఎంఎ కోటేశ్వరరావు పర్యటన

అనంతపురం కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఇంటింటి ఓటర్ల సర్వేను సమీక్షించేందుకు మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ కోటేశ్వరరావు గురువారం అనంతపురం రానున్నారు. ఇందులో భాగంగా టీవీ టవర్ సమీపంలోని పీజేఆర్ కళ్యాణ మండపంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు, సంక్షేమ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

మాజీమంత్రి శైలజానాథ్ పర్యటన

శింగనమల : మండలంలోని పలు గ్రామాల్లో మాజీమంత్రి శైలజానాథ్ బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా పెద్ద మట్లగొంది, చిన్న మట్లగొంది, సలకంచెరువు, ఇరవెందుల, రాచేపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకం అయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రతాపరెడ్డి, నాయకులు పూల ప్రసాద్ సలకంచెరువు శీనాగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఛైర్మన్ రామ్‌చరణ్ యాదవ్, విష్ణునారాయణ, రాచేపల్లి వెంకటరాముడు, నారాయణస్వామి యాదవ్ బండి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎఐఎస్‌ఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

రాయదుర్గం : పట్టణంలోని ఎన్‌జిఒ హోంలో ఎఐఎస్‌ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా అభిషేక్, ఉపాధ్యక్షులుగా సుదీప్ విష్ణు మంతేష్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా శశి, ఈశ్వర్, వీరేష్, కోశాధికారిగా మల్లికార్జునతోపాటు 21 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయిస్వామి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల పాదయాత్ర

గుత్తి : మరోసారి వైసిపి విజయం సాధించి జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ గుత్తికి చెందిన వైసిపి నాయకులు బుధవారం పాదయాత్ర చేపట్టారు. గుంతకల్లులో జరిగే మస్తానయ్య ఉరుసును పురస్కరించుకుని స్థానిక పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు కటిక మున్వర్, పి. సునీల్ కుమార్, చెన్నాజీ, తదితరులు గుత్తి నుంచి గుంతకల్లులోని మస్తానయ్య దర్గా వరకూ పాదయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, జిల్లా నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఎం.రంగస్వామి, సివి.రంగారెడ్డి, హమాలీ రామాంజీ, మర్తాడు అన్సర్, సుంకం రఫీ, రోప్, కౌన్సిలర్లు వాల్మీకి శివ, నజీర్, కెవి.రమణ, నరేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

అనంతపురం : స్థానిక సాయినగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 గ్రూపులు పోటీపడగా అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. ప్రతిభ కనబరిచిన కళాశాల ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు బి.చైత్రేష్, మనోజ్‌కుమార్‌ను బుధవారం అభినందించారు. ఈకార్యక్రమంలో అనంతపురం నారాయణ గ్రూప్ డీన్ బద్రీనాథ్, ఎజిఎం వెంకట్రామిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌బాబు, ఎజిఎం చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

మహిళా సంఘాల బలోపేతానికి కృషి : ఎంపీ రంగయ్య

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపి తలారి రంగయ్య తెలిపారు. సెర్ప్ ఉద్యోగులకు 23 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడంతో ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేలా వృద్ధి సాధించాలన్నారు. మహిళల జీవితాల్లో వెలుగు నింపేలా పనిచేయాలన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అనంతపురంలో ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న కణేకల్ ఎపిఎం గోవిందు, రాయదుర్గం, డి.హీరేహాల్ సిసిలు తిప్పేసి, వేణుగోపాల్, యానిమేటర్లు లక్ష్మి, శ్రావణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మాధవరెడ్డి, వైసిపి నాయకులు బోర్‌వెల్ నాగిరెడ్డి, రాయదుర్గం ఐకెపి క్లస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఐకెపి ఉద్యోగులు